# మావోయిస్టుల పోరాటం..

# విస్మరించలేని అధ్యాయం...

## “నిన్నటి పోరాటం - ఒక అనుభవం.. నేటి మార్పు - ఒక ఆయుధం..

భారతదేశ సామాజిక చరిత్రలో మావోయిస్ట్ ఉద్యమం ఒక రక్తతర్పణం. అది కేవలం ఒక రాజకీయ పార్టీ కాదు, అణచివేతకు గురైన కోట్లాది మంది ప్రజల గుండెల్లో రగిలిన ఆత్మగౌరవ నిప్పుకణిక. భారతదేశ సామాజిక, రాజకీయ ముఖచిత్రంలో మావోయిస్ట్ పోరాటం ఒక విస్మరించలేని అధ్యాయం. నక్సల్బరీ పంథా నుండి దండకారణ్యం వరకు సాగిన ఈ ప్రస్థానం సామాన్యుడి హక్కుల కోసమే పుట్టింది. దశాబ్దాల పోరాట చరిత్ర, వేలమంది అమరుల త్యాగాలు, పాలకుల క్రూరమైన అణచివేత, దోపిడీల నేపథ్యంలో నేడు ఈ ఉద్యమం ఒక చారిత్రక సంధిగ్ధంలో ఉంది. ఈ తరుణంలో సాయుధ పంథా నుండి ప్రజాస్వామ్య పోరాట వేదికపైకి రావడం అనేది లొంగుబాటు కాదు, అది అమరుల ఆశయాలను సాకారం చేసే ఒక “వ్యూహాత్మక పరిణితి“. చారు మజుందార్ నుండి కానూ సన్యాల్ వరకు, వెయ్యి అబద్ధాల మధ్య బతికే పాలకుల కంటే భిన్నంగా, అడవిని తల్లిగా భావించి ప్రాణాలర్పించిన వేలాది మంది కార్యకర్తల త్యాగం ఈ ఉద్యమ పునాది. దశాబ్దాలుగా అడవిని అండగా చేసుకుని, అణచివేతకు వ్యతిరేకంగా సాగిన ఈ పోరాటం స్ఫూర్తిదాయకం. దశాబ్దాల కాలంగా “తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం“ అనే సిద్ధాంతంతో సాగిన మావోయిస్ట్ ఉద్యమం వరుస ఎన్‌కౌంటర్లు మరియు పెరుగుతున్న లొంగుబాట్లు ఆ పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో, ఆ పార్టీ గనుక “సంగ్రామం నుండి సంవిధానం” (Constitution)‘ వైపు అడుగులు వేస్తే కలిగే సామాజిక, రాజకీయ ప్రభావాలు అత్యంత శక్తివంతమైనవి. పాలకుల దోపిడీ స్వరూపం మారుతున్న వేళ, పోరాట పంథా కూడా ప్రజల ప్రయోజనాలే కేంద్రంగా పరిణామం చెందాల్సిన చారిత్రక అవసరం ఏర్పడింది. రాజ్య హింస, ఎన్‌కౌంటర్లు, నాయకత్వ లేమి వంటి సవాళ్లు ఎదురవుతున్న వేళ, ఈ ఉద్యమం తన పోరాట పంథాను “ప్రజాస్వామ్య స్రవంతి“ వైపు మళ్లించడం అనేది ఒక చారిత్రక అవసరం మాత్రమే కాదు, అది పాలకుల వెన్నులో వణుకు పుట్టించే ఒక వ్యూహాత్మక పరిణితి కూడా. వేలాది మంది కార్యకర్తల త్యాగం ఈ ఉద్యమ పునాది. భూస్వాముల కబంధ హస్తాల్లో నలిగిపోయిన వెట్టిచాకిరీ బతుకులకు ఆయుధమే అండగా నిలిచింది. దళిత, గిరిజన, అణగారిన వర్గాలకు ‘మేము కూడా మనుషులమే‘ అనే ఆత్మగౌరవ గుర్తింపును ఈ ఉద్యమం తెచ్చింది. నేటి పాలక వర్గం అభివృద్ధి అనే ముసుగులో అత్యంత క్రూరంగా వనరులను దోచుకుంటోంది. పారిశ్రామికీకరణ పేరుతో గిరిజనులను మాతృభూమి నుండి దూరం చేయడం, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడం పాలకుల ప్రధాన అజెండాగా మారింది. కార్పొరేట్ అనుకూల విధానాలతో నియంతృత్వ పోకడలతో నేటి పాలకులు ప్రశ్నించే గొంతుకలను ‘దేశ ద్రోహం‘ ముద్ర వేసి జైళ్లలో మగ్గేలా చేయడం లేదా ఎన్‌కౌంటర్ల పేరుతో తుద ముట్టించడం వంటి చర్యల ద్వారా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. తద్వారా పాలక వర్గం తన అధికారాన్ని సుస్థిరం చేసుకుంటోంది. ‘జల-జంగల్-జమీన్‘పై హక్కులను గిరిజనుల నుండి లాక్కొని, దేశ సంపదను కార్పొరేట్ దిగ్గజాలకు కట్టబెట్టడమే నేటి పాలకుల అసలు లక్ష్యంగా మారింది. ప్రజాస్వామ్య పంథా అనేది లొంగుబాటు కాదు... పోరాట విస్తరణకు ఒక మార్గం. ముఖ్య నాయకులు రాజ్యాంగబద్ధమైన పోరాటాన్ని ఎంచుకోవడం అనేది ఓటమి కాదు. అది పోరాట క్షేత్రాన్ని “అడవి నుండి జనారణ్యానికి“ మార్చడం. తుపాకీతో చేసే పోరాటంలో ప్రజలు కేవలం సాక్షులుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. కానీ ప్రజాస్వామ్య పోరాటంలో ప్రతి సామాన్యుడు ఒక సైనికుడవుతాడు. ఓటు అనే ఆయుధంతో దోపిడీ పాలకుల పీఠాలను కదిలించవచ్చు. అవినీతిమయమైన నేటి రాజకీయాల్లో, క్రమశిక్షణ మరియు సిద్ధాంత బలం ఉన్న విప్లవ నాయకులు ప్రవేశిస్తే, అసెంబ్లీలో పేదవాడి గొంతుక మారుమోగుతుంది. రాజ్యాంగం కల్పించిన హక్కులతో పోరాడితే, ప్రపంచం మొత్తం ఆ పోరాట పక్షాన నిలుస్తుంది. ఇది పాలకుల అణచివేత యంత్రాంగానికి దొరకని ప్రబలమైన శక్తి మారుతుంది. అటవీ ప్రాంతాల్లో రక్తపాతం ఆగి, విద్య, వైద్యం మరియు మౌలిక సదుపాయాలు హక్కులుగా మారుతాయి. గిరిజన యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుంది. కార్పొరేట్ అజెండాల మధ్య నలిగిపోతున్న సామాన్యుడి కోసం ఒక శక్తివంతమైన ప్రత్యామ్నాయ నైతిక రాజకీయ శక్తి ఉద్భవిస్తుంది. అణగారిన వర్గాల ప్రతినిధులు నేరుగా అధికార పీఠాలపై కూర్చుని తమ సమస్యలకు తామే పరిష్కారాలు వెతుక్కుంటారు. ఈ మార్పు పూలబాట కాదు. దశాబ్దాల శత్రుత్వం ఒక్కరోజులో మాయం కాదు. రాజ్యాంగ బద్ధంగా పని చేస్తామన్న వారికి ప్రభుత్వం రక్షణ కల్పించాలి. పాత కేసుల పేరుతో వేధించకుండా, పునరావాసం కల్పించి గౌరవప్రదమైన జీవితాన్ని ఇవ్వాల్సిన భాద్యత ప్రభుత్వాలపై వుంది. దశాబ్దాల పాటు ప్రాణత్యాగం చేసిన కుటుంబాలకు ఈ మార్పును “ఓటమి“గా కాకుండా “వ్యూహాత్మక విజయం“గా వివరించాల్సిన బాధ్యత నాయకత్వంపై ఉంది. యుద్ధం ముగియలేదు... రూపం మారింది. దోపిడీ పాలకులు ఎప్పుడూ ప్రజలు హింసలో నలిగిపోవాలని కోరుకుంటారు, తద్వారా వారిని అణచడం సులభమవుతుంది. కానీ, మావోయిస్ట్ పార్టీ గనుక తన పోరాట స్ఫూర్తిని రాజ్యాంగ పరిధిలోకి తీసుకువస్తే, అది పాలకులకు అర్థం కాని ఒక “అజేయమైన జనశక్తి“గా మారుతుంది. ఆయుధాన్ని పక్కన పెట్టడం అంటే ఆశయాన్ని వీడటం కాదు... “ప్రజలనే అత్యంత శక్తివంతమైన ఆయుధంగా“ మలచుకోవడమే అసలైన విజయం. ఇది ప్రజాస్వామ్య ముసుగులో సాగుతున్న దోపిడీ పాలనపై సామాన్యుడి గెలుపుకు నాంది! “ మావోయిస్ట్ ఉద్యమం కేవలం భావోద్వేగాల మీద మాత్రమే కాకుండా, లోతైన సామాజిక-ఆర్థిక అసమానతల మీద నిర్మితమైంది. ఈ ఉద్యమం ప్రజాస్వామ్య బాట పడితే కలిగే మార్పు అనూహ్యం. మావోయిస్ట్ ఉద్యమానికి ప్రధాన ఇంధనం ‘భూమి‘. ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ (FRA 2006) క్రింద నేటికీ గిరిజన ప్రాంతాల్లో లక్షలాది క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయి. లేదా తిరస్కరించబడ్డాయి. సుమారు 40% పైగా దరఖాస్తులు సాంకేతిక కారణాలతో తిరస్కరణకు గురవుతున్నాయి. సాయుధ పోరాటం ద్వారా భూమిని పంచడం కంటే, ప్రజాస్వామ్య వ్యవస్థలో భాగమై ‘అటవీ హక్కుల చట్టాన్ని‘ పక్కాగా అమలు చేయించడం ద్వారా, లక్షలాది గిరిజన కుటుంబాలకు చట్టబద్ధమైన యాజమాన్య హక్కులు కల్పించవచ్చు. ఇది వారిని శాశ్వత భూ యజమానులుగా మారుస్తుంది. భారతదేశంలోని ఖనిజ సంపదలో దాదాపు 80% నుండి 90% వరకు గిరిజన ప్రాంతాల్లోనే (ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఒడిశా) ఉంది. వేల కోట్ల రూపాయల ఖనిజాలు తరలిపోతున్నా, స్థానిక గిరిజనుల తలసరి ఆదాయం జాతీయ సగటు కంటే 50% తక్కువగా ఉంటోంది. దీనికి ప్రధాన కారణం కార్పొరేట్ దోపిడీ - వనరుల విధ్వంసం. వ్యూహాత్మక మార్పుతో మావోయిస్టులు అసెంబ్లీలో ప్రాతినిధ్యం వహిస్తే, ‘పెసా‘ (గ్రామసభల చట్టం, 1996) చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయవచ్చు. గ్రామసభల అనుమతి లేకుండా కార్పొరేట్ శక్తులు ఒక్క ఇంచు భూమిని కూడా తీసుకోలేని పరిస్థితిని రాజ్యాంగ బద్ధంగా సృష్టించవచ్చు. తుపాకీ వీడి ఓటు పడితే, మానవ వనరులు (Human Resources) దేశ నిర్మాణంలో భాగమవుతాయి. గిరిజన యువతకు సివిల్ సర్వీసెస్, రాజకీయాలు మరియు ఉన్నత విద్యలో రిజర్వేషన్ల ద్వారా కీలక పాత్ర లభిస్తుంది. సాయుధ పోరాట స్థితిలో భద్రతా కోసం వేల కోట్లు రూపాయల బడ్జెట్ ఆయుధాలకే కేటాయిస్తున్నారు. ఆ బడ్జెట్ ను విద్య, వైద్యం, వ్యవసాయం వైపు మళ్లించవచ్చు. గిరిజనులకు భూమిపై శాశ్వత చట్టబద్ధ హక్కులు లభిస్తాయి. గిరిజన యువత గెరిల్లా సైనికులుగా కాకుండా రాజకీయ నాయకులుగా, అధికారులుగా ఎదిగే అవకాశం వున్నది. ఆయుధం అణచివేతకు వ్యతిరేకంగా పని చేయవచ్చు, కానీ రాజ్యాంగబద్ధమైన అధికారం మార్పును శాశ్వతం చేస్తుంది. మావోయిస్ట్ పార్టీ తన సిద్ధాంత బలాన్ని, క్రమశిక్షణను ఈ వ్యవస్థలోని లోపాలను సవరించడానికి ఉపయోగిస్తే... అది కేవలం ఒక రాజకీయ మార్పు మాత్రమే కాదు, భారతదేశ చరిత్రలోనే అతిపెద్ద “సామాజిక-ఆర్థిక విప్లవం“ అవుతుంది. అడవి బిడ్డల ఆశయాలే సాక్ష్యంగా, ప్రజాస్వామ్యమే సరైన వేదికగా నిలుస్తుంది. అణగారిన వర్గాల గొంతుకకు చట్టబద్ధత చేకూరుతుంది. మావోయిస్టులు ప్రతిపాదించే జల, జంగల్, జమీన్ సమస్యలు వాస్తవికమైనవి. వారు రాజ్యాంగ పరిధిలోకి వస్తే, ఆ సమస్యలను పార్లమెంటరీ వేదికలపై, న్యాయస్థానాల్లో మరింత బలంగా వినిపించే అవకాశం ఉంటుంది. ఇది కేవలం గెరిల్లా పోరాటంలా కాకుండా, ఒక చట్టబద్ధమైన సామాజిక విప్లవంగా మారుతుంది. చరిత్ర ఎప్పుడూ ఒకే బిందువు వద్ద ఆగిపోదు. ప్రవాహంలా సాగే కాలంలో సిద్ధాంతాలు, పంథాలు కూడా పరిణామం చెందాలి. దశాబ్దాల పాటు అడవిని అండగా చేసుకుని, తుపాకీని గొంతుకగా మార్చుకున్న మావోయిస్ట్ ఉద్యమం, నేడు చట్టబద్ధమైన పోరాట పంథాను ఎంచుకోవడం అనేది కేవలం ఒక “లొంగుబాటు“ కాదు, అది ఒక “వ్యూహాత్మక విజయం“. సాయుధ పోరాటమే శ్వాసగా బతికిన కార్యకర్తల్లో ఈ మార్పు తీవ్ర నైరాశ్యాన్ని నింపవచ్చు. “వ్యవస్థను కూల్చాలనుకున్న వారే వ్యవస్థలో భాగమవ్వడమా?“ అనే ప్రశ్న కేడర్‌లో చీలికకు దారితీసే ప్రమాదం ఉంది. దశాబ్దాల పాటు సాయుధ పోరాటాన్ని నమ్మి ప్రాణత్యాగం చేసిన కుటుంబాలకు సమాధానం చెప్పడం పార్టీకి పెద్ద సవాలుగా మారుతుంది. ఈ ఆకస్మిక మార్పును ప్రజలు “ఓటమి“గా భావించే అవకాశం ఉంది. అటు ప్రజల్లోనూ, ఇటు కార్యకర్తల్లోనూ కలిగే గందరగోళాన్ని నాయకత్వం తన వాగ్ధాటితో, ఆచరణతో తొలగించాలి. ప్రజాస్వామ్య స్రవంతిలోకి వచ్చాక రాజకీయ అణచివేత భయం, పాత కేసుల పేరుతో ప్రభుత్వం వారిని వేధించే అవకాశం ఉంటుందని నాయకత్వం భయపడవచ్చు. ప్రధాన స్రవంతి రాజకీయాల్లో ఉండే కుట్రలు, తాయిలాల మధ్య మావోయిస్ట్ పార్టీ తన నైతిక విలువలను కోల్పోయే ప్రమాదం ఉంది. ఎప్పుడూ ఒకేలా ఉండదు. హింస ఎప్పటికీ పరిష్కారం కాదని చరిత్ర నిరూపించింది. మావోయిస్ట్ పార్టీ తన పంథాను మార్చుకుని, రాజ్యాంగం కల్పించిన హక్కుల ద్వారా పోరాడితే, అది కేవలం ఆ పార్టీకే కాక, భారత ప్రజాస్వామ్యానికే ఒక గొప్ప మలుపు అవుతుంది. ఆయుధం వదిలి అక్షరంతో, ఓటుతో పోరాడటం అనేది బలహీనత కాదు, అది మారుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా తీసుకునే సాహసోపేతమైన విజ్ఞతతో కూడిన నిర్ణయం. దీనితో జరగబోయే సామాజిక ప్రభావం ఒక నూతన విప్లవంగా గోచరిస్తుంది. గతంలో దోపిడీ నేరుగా ఉండేది, కానీ నేడు అది ‘అభివృద్ధి‘ అనే ముసుగులో సాగుతోంది. జల-జంగల్-జమీన్ ఆక్రమణ, పారిశ్రామికీకరణ పేరుతో గిరిజనులను వారి మాతృభూమి నుండి దూరం చేయడం, ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేయడం పాలకుల ప్రధాన అజెండాగా మారింది మావోయిస్ట్ ఉద్యమం అంటే కేవలం ఆయుధాల ప్రదర్శన కాదు, అది ఒక “ఆత్మగౌరవ పోరాటం“. భూస్వామ్య వ్యవస్థను గడగడలాడించి, పేదవాడికి భూమిపై హక్కు కల్పించిన చరిత్ర ఆ ఉద్యమానికి ఉంది. వెట్టిచాకిరీ నుండి విముక్తి, కనీస వేతనం కోసం సాగిన పోరాటాలు సామాజిక చైతన్యాన్ని రగిలించాయి. నేడు నాయకత్వం ఎన్కౌంటర్ల పాలవుతున్నా, ఆ పోరాటంలో ఉన్న “త్యాగ నిరతి“ మరియు “ప్రజా పక్షపాతం“ అనేవి ప్రజల గుండెల్లో సజీవంగానే ఉన్నాయి. నిబద్ధత కలిగిన నాయకత్వం, క్రమశిక్షణ, నిస్వార్థం, ప్రజల పట్ల అంకితభావం ఉన్న నాయకులు అసెంబ్లీలోనో, పార్లమెంటులోనో అడుగుపెడితే, అది పాలక పక్షాలకు ఒక గట్టి హెచ్చరిక అవుతుంది. మావోయిస్ట్ పార్టీ ప్రజాస్వామ్య బాట పడితే, అది భారత రాజకీయాల్లో ఒక “ప్రత్యామ్నాయ రాజకీయ శక్తి“గా ఎదిగే అవకాశం ఉంది. ఇప్పటివరకు ఎన్నికల రాజకీయాల్లో కార్పొరేట్ శక్తుల ఆధిపత్యం నడుస్తోంది. క్రమశిక్షణ, అంకితభావం ఉన్న మావోయిస్ట్ నాయకత్వం గనుక ఎన్నికల రంగంలోకి దిగితే, ప్రజా సమస్యలపై ఒక శక్తివంతమైన ప్రతిపక్షం తయారవుతుంది. ఆయుధం పట్టిన చేతులు కలం పడతాయి. గిరిజన యువతకు రాజ్యవ్యవస్థలో భాగస్వామ్యం లభిస్తుంది. ఇది ఒక తరం కోల్పోయిన అవకాశాలను తిరిగి తెచ్చిపెడుతుంది. కార్పొరేట్ అజెండాల మధ్య నలిగిపోతున్న సామాన్యుడి గొంతుక, రాజ్యాంగ రక్షణతో మరింత బిగ్గరగా వినిపిస్తుంది. సంపద అంతా కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతమై, పేదవాడు మరింత పేదవాడిగా మారుతున్న దుస్థితి నేటికీ కొనసాగుతోంది. ప్రజాస్వామ్య పంథాను అనుసరించడం లొంగుబాటు కాదు, యుద్ధ క్షేత్ర మార్పును సూచిస్తుంది. ముఖ్య నాయకులు చంపబడుతున్న లేదా లొంగిపోతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, రాజ్యాంగబద్ధమైన పోరాటాన్ని ఎంచుకోవడం అనేది బలహీనత కాదు. అది పోరాట క్షేత్రాన్ని “అడవి నుండి అసెంబ్లీకి“ మార్చడం. అడవిలో ఉంటే వినిపించని గొంతు, ప్రజాస్వామ్య వేదికలపై వినిపిస్తే అది పాలకులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఆశయం సజీవం - ఆయుధం మారుతోంది. అవినీతిమయమైన ప్రస్తుత రాజకీయాల్లో మావోయిస్ట్ భావజాలం ఒక ‘శుద్ధీకరణ‘ ప్రక్రియలా పనిచేస్తుంది. ఆయుధం ఇచ్చే విజయం తాత్కాలికం, కానీ ఆలోచన తెచ్చే మార్పు శాశ్వతం. రాజ్యాంగం అనేది కేవలం ఒక పుస్తకం కాదు, అది కోట్లాది మంది భారతీయుల ఆకాంక్షలకు ప్రతిరూపం. మావోయిస్టులు ఆ ప్రతిరూపంలో భాగస్వాములైతే, దేశంలోని అణగారిన వర్గాలకు ఒక కొత్త ఆశ చిగురిస్తుంది. ఇది రక్తపాతం లేని విప్లవం... ఇది “ప్రజాస్వామ్య విప్లవం“. ధన బలంతో సాగే ఎన్నికలను, జనం బలంతో ఎదుర్కొనే ఒక నూతన ప్రత్యామ్నాయ రాజకీయ సంస్కృతి మొదలవుతుంది. పాలకులు ఇకపై అడ్డగోలుగా వనరులను దోచుకోలేరు, ఎందుకంటే వారిని ప్రశ్నించే శక్తి ప్రజల మధ్య నుండే ఉద్భవిస్తుంది. తుపాకీ బలం కంటే ప్రజా బలం గొప్పది. మావోయిస్ట్ పార్టీ గనుక ప్రజలను నేరుగా రాజకీయాల్లోకి నడిపిస్తే, అది పాలకుల పీఠాలను కదిలించే “ఓటు విప్లవం“ అవుతుంది. రాజ్యాంగం కల్పించిన హక్కులతో న్యాయస్థానాల్లోనూ, వీధుల్లోనూ పోరాడితే, పాలకుల ప్రజావ్యతిరేక ఒప్పందాలను బట్టబయలు చేయవచ్చు. కార్పొరేట్ శక్తులకు అడ్డుకట్ట వేయవచ్చు. దోపిడీ పాలకులు ఎప్పుడూ ప్రజలు విడిపోవాలని, హింసలో నలిగిపోవాలని కోరుకుంటారు. కానీ, మావోయిస్ట్ పార్టీ తన పోరాట స్ఫూర్తిని రాజ్యాంగ పరిధిలోకి తీసుకువస్తే, అది పాలకుల అణచివేత యంత్రాంగానికి దొరకని ఒక “అజేయమైన శక్తి“గా మారుతుంది. ఆయుధాన్ని వీడటం అంటే ఆశయాన్ని వీడటం కాదు... ప్రజాస్వామ్య ముసుగులో దోపిడీ చేస్తున్న పాలకుల ముసుగును తొలగించడానికి “ప్రజలనే ఆయుధంగా“ మార్చుకోవడమే. ఆయుధాన్ని పక్కన పెట్టడం అంటే ఆశయాన్ని వీడటం కాదు... “ప్రజలనే అత్యంత శక్తివంతమైన ఆయుధంగా“ మలచుకోవడం వ్యూహాత్మక విజయం. ఇది ప్రజాస్వామ్య ముసుగులో సాగుతున్న దోపిడీ పాలనపై సామాన్యుడి గెలుపుకు నాంది! “మారిన కాలానికి... మారని ఆశయంతో... ప్రజా పక్షాన సమరశంఖం!““ మార్పు నిరంతరం... పోరాటం అనివార్యం... గమ్యం ప్రజాస్వామ్యం!“ ఆయుధాన్ని పక్కన పెట్టడం అంటే ఆశయాన్ని వీడటం కాదు... ఆయుధం కంటే శక్తివంతమైన “ప్రజా చైతన్యాన్ని“ ఆయుధంగా మలచుకోవడమే అసలైన విజయం. ఇది అడవి బిడ్డల ఆత్మగౌరవ పోరాటంలో ఒక నూతన అధ్యాయం! “మరణించిన వీరుల సాక్షిగా... మారని ఆశయంతో... జనసముద్రపు అలలై తీరం దాటాలి“ ప్రజల రాజ్యం మన అందరి లక్ష్యం. అడవిలో మొదలైన అడుగు .. దేశ రాజధాని ఎర్ర కోట వైపు సాగాలి. “భారత జాతీయ వాద కమ్యూనిజం” వెలుగులో “ “నవ భారత నిర్మాణం” కోసం, అచంచల విశ్వాసంతో, చట్ట సభలే లక్ష్యంగా, ప్రజలే కేంద్రంగా ముందుకు నడవాలి. “నిన్నటి పోరాటం - ఒక అనుభవం.. నేటి మార్పు - ఒక ఆయుధం.. రేపటి గెలుపు - ప్రజల సొంతం!“




ది. 12.03.2026 విశ్వ జంపాల, న్యాయవాది రాష్ట్ర ఉపాధ్యక్షులు తెలంగాణ విద్యావంతుల వేదిక మొబైల్ నంబర్. 7793968907